# ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

తేది: 26.11.2021

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శనివారం ఉదయం 11.00 గంటలకు వర్శిటీలోని అన్ని విభాగాల్లో భారత రాజ్యాంగం యొక్క పీఠిక పఠనం చేశారు. వర్శిటీ పరిపాలనా విభాగం ఎదుట వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు బోధన, బోధనేతర సిబ్బందికి రాజ్యాంగ యొక్క పీఠిక పఠనం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్శిటీ ఎమెనో భవనంలోని సెమినారు హాలులో చరిత్ర శాఖ ఆచార్య అరవింద్ గారి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో "భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిది" అన్న అంశంపై సదస్సును నిర్వహించారు.

ఈ సమావేశంలో వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న భారతావనికి. ఎందరో మహాత్ములు, గొప్ప వ్యక్తుల త్యాగఫలితాలతో 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్య భారతంగా అవతరించిందన్నారు. దాదాపు 200 ఏళ్ళ బ్రిటీషర్ల పాలనతో దోపిడీకి గురై అస్తవ్యస్తమైన భారతావనిని స్వాతంత్ర్య అనంతరం ఏకతాటిపైకి నడిపించడంలో మన రాజ్యాంగ కీలన భూమిక పోషించిందన్నారు. 1947లో స్వాతంత్ర్యం లభించిన రెండేళ్ళ తర్వాత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26 నాటి రాజ్యాంగ పరిషత్‌లో ఆమోదించి స్వీకరించారన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున పాఠశాలలు, విద్యా సంస్థల్లో అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను తెలిసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.

రెక్టార్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... పరాయి పాలన నుంచి విముక్తి పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ఒక లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా మనకు ఎంతో గర్వకారణమన్నారు. మనతో పాటు మననుండి విడిపోయిన పక్కదేశమైన పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం కొంతకాలం వుంటుందని.. మరికొంత కాలం సైనిక పాలన వస్తుందని అన్నారు. రాజ్యాంగం మన తల్లి లాంటిదని.. మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఇంత బాగా నడుస్తుంది అంటే అది రాజ్యాంగ వ్యవస్థ గొప్పతనమని అన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య విలువలను తెలుసుకొని మనం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ... భారతదేశానికి రాజ్యాంగం అనేది తల్లిలాంటదని చెప్పడం జరుగుతోందని.. మాతృదేవో భవ అని మొదటి స్థానం తల్లికి ఇస్తున్నామని.. తల్లికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో అంతే ప్రాధాన్యత అనేది మనదేశంలో రాయబడినటువంటి రాజ్యాంగానికి ఇవ్వాలని కోరారు. రాజ్యాంగంలో ఎందరో మహానుభావులు ఆనాటి కాలానికి అనుగుణంగా.. ఆనాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రావారని.. ఈ 70 సంవత్సరాల కాలంలో 104 సార్లు పాతనీరు పోతూ ఉంటే కొత్తనీరు వచ్చినట్లుగా ఈ నాటిప్రజల అవసరాలకు అనుగుణంగా అందులో మార్పులు చేసుకుంటూ వస్తున్నామన్నారు. మనకు ఇన్ని హక్కులు కల్పించినటువంటి రాజ్యాంగాన్ని మనం గౌరవిస్తూ మనయొక్క హక్కులను మనం పొందుతూ కాపాడుకుంటూ.. కేవలం హక్కులే కాకుండా మన బాధ్యతను గుర్తెరిగి మనం ప్రవర్తిస్తే మన రాజ్యాంగాన్ని మనం గౌరవించినట్లు అవుతుందని అన్నారు.

అనంతరం డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరి లోకనాథం, చరిత్ర శాఖాధ్యక్షులు ఆచార్య అరవింద్, ప్రసారాంగ డైరెక్టర్ ఆచార్య డి.వి.శ్రవణ్ కుమార్‌లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**




DRAVIDIAN UNIVERSITY
CONSTITUTIONAL DAY
Prof. Tummala Ramakrishna


DRAVIDIAN UNIVERSITY
CONSTITUTIONAL DAY
Prof. Tummala Ramakrishna




Vemana

